జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 31-1-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 233 పేజీలు: 4 వెల : రూ.7


# సెటిల్‌మెంట్.. శంకరుడు



శంకరుడి లీలలు.. ఆ సీక్రెట్ వీడియో.. అతగాడి వలలో పడి మోసపోయిన బాధితుల మొర.. మరో కథనంలో..

* కలెక్షన్ కింగ్‌గా ఈ కానిస్టేబుల్‌కు గుర్తింపు
* సెటిల్‌మెంట్లలో సిద్ధహస్తుడు
* మనోడి వలలో పడి ఓ సీఐ బలి
* అతని ఆస్తులు.. కోటికిపైనే



**శ్రీకాకుళం క్రైం, జనవరి 30 (వార్త):** కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌లో ఓ కానిస్టేబుల్ ..శంకరుడు కలెక్షన్ కింగ్‌గా పేరు సంపాదించాడు. విధులను గాలికొదిలేసి వసూళ్లపర్వంపైనే దృష్టి పెడతాడు. మనోడు మంచి మాటకారి. స్టేషన్‌కు ఏ అధికారి వచ్చినా తన మాటలు, చేష్టలతో పడగొడతాడట. దీంతో మనోడి వలలో పడి ఆ తర్వాత గిలగిల కొట్టుకున్న ఎస్‌ఐలు, సీఐలు ఉన్నారట. ఇతని వలలో పడి ఓ సీఐ బలైపోయాడని గుసగుసలు ఉన్నాయి. అవినీతి వ్యవహారాలు, సెటిల్‌మెంట్లలో మనోడు సిద్ధహస్తుడు. ఓ డీఎస్పీ పేరు చెప్పి మరీ డబ్బులు గుంజేస్తుంటాడట. మనోడు చేసిన ఓ వ్యవహారం విషయంలో మరో కానిస్టేబుల్ గుట్టుగా వీడియో కూడా తీశాడట. ఈవిషయం తెలుసుకున్న శంకరుడు ఉన్నతాధికారికి చెప్పి దగ్గరుండీ మరీ ఈ వీడియోను డిలీట్ చేయించాడట. ఈ విషయం ఆనోటా ఈనోటా పాకడంతో స్టేషన్ అధికారులు కూడా మనోడి మీద గుర్రుగా ఉన్నారట. గతంలో మనోడు చేసిన రాచకార్యాలకు గాను పోలీసు అధికారులు.. పనిష్‌మెంట్ కింద ట్రాఫిక్ డ్యూటీ వేశారు. అక్కడ కూడా మనోడు తగ్గేదెలే అంటూ దారికాచి మరీ దోచేస్తుంటాడన్న విమర్శలు ఉన్నాయి. యాభై, వంద ఇచ్చినా చాలు అన్నట్టుగా వ్యవహరిస్తుంటాడని చిరువ్యాపారులు వాపోతున్నారు. రెండువేల నోట్ల రద్దు సమయంలో ఆ నోట్ల మార్పిడిలో ఈ శంకరుడు పెద్ద ఎత్తున కమీషన్లకు కక్కుర్తి పడి లావాదేవీలు చేశాడని గుసగుసలు వినిపించాయి. మనోడి నిర్వాకం వల్ల ఓ సీఐ బలైపోయాడు. ట్రాఫిక్‌లో విధులు నిర్వహిస్తూ క్రైం కానిస్టేబుల్‌నని చెప్పుకుంటూ వసూళ్లపర్వానికి దిగుతుంటాడు.. ఈ శంకరుడు. శ్రీకాకుళం రెంటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో మనోడు చేసిన అవినీతి, అక్రమాలు బయటపడడంతో పలాసకు బదిలీ అయింది. అయినా అతని తీరులో మార్పు రాలేదు. కాశీబుగ్గ ఎస్‌ఐలకు తానెంత చెప్పితే అంతేనని పలువురిని బెదిరిస్తూ కాసులు కలెక్షన్ చేస్తుంటాడని తోటి సిబ్బందే గుసగుసలాడుకుంటున్నారు. సాధారణ కానిస్టేబుల్‌గా అతగాడి మంచి ఆస్తులు కూడబెట్టుకున్నాడు. అతను మెయింటినెన్స్ కూడా చాలా కాస్ట్లీగానే ఉంటుందట. కాశీబుగ్గ పీఎస్‌లో మీకోసం నిర్వహించే ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి.. ఇక్కడ పనిచేస్తున్న కొందరు సిబ్బంది రాచకార్యాలపై దృష్టిపెడితే మరిన్ని వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.




27న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ

## ఎమ్మెల్సీ ఎన్నిక

* జనవరి 29 నుంచే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు * 24 గంటల్లో రాజకీయ పోస్టర్లు, ఫొటోలు తొలగించండి * ఫిబ్రవరి 3న నామినేషన్ల స్వీకరణ * 10న ముగియనున్న నామినేషన్లపర్వం * 11న పరిశీలన, 13న ఉపసంహరణ * 27న పోలింగ్, మార్చి 3న కౌంటింగ్ * జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

బాపూజీ బాట..

## విశ్వశాంతికి స్ఫూర్తి

☞ విజిలెన్స్ ఎస్పీ బర్ల ప్రసాదరావు ☞ 105 అడుగుల ఎత్తులో జాతీయ జెండా ఆవిష్కరణ

లోపలి పేజీల్లో

## మదర్ థెరిస్సా ఆశ్రమం సందర్శన

**శ్రీకాకుళం టౌన్, జనవరి 30(వార్త):** నగరంలోని సానావీధి వద్ద గల మదర్ థెరిస్సా ఆశ్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసి నాయుడు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నలుగురికి సేవ చేసే దృక్పథం అందరిలోనూ ఉండాలన్నారు. వృద్ధులు దేశానికి ఎప్పటికీ భారం కాద న్నారు. మార్గదర్శి జాతిపిత అయినటువంటి మహాత్మ గాంధీని స్మరించు కుంటూ అతను చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలో గల వృద్ధులకు దుప్పట్లను, పండ్లను అందజేశారు. కార్యక్రమంలో జి.ఇందిరా ప్రసాద్ పాల్గొన్నారు.





జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## కార్గో ఎయిర్‌పోర్ట్‌తో ఉద్దానం రైతులకు అన్యాయం

**మందస, జనవరి 30(వార్త):** మందస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలో కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మిస్తే ఉద్దానం రైతులకు అన్యాయం జరుగుతుందని మహేంద్ర రైతు సంఘ అధ్యక్షుడు బెస్త కామేశ్వరరావు అన్నారు. ఈ మేరకు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు ఆయన లేఖ రాశారు. ఉద్దానం రైతులు కార్గో విమానాశ్రయము విషయమై ఆందోళన చెందుతున్నారన్నారు. కార్గో ఎయిర్ పోర్ట్ వేరే ప్రాంతములో వ్యవసాయానికి పనికి రాని భూములలో నిర్మాణం చేపట్టాలని కోరారు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు, జీడిపిక్కలు, కొబ్బరి పంట గిట్టుబాటు ధర, కొబ్బరి, జీడి బోర్డులు కావాలని ఉద్దానం కోరుతుందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు మేలుచేయాలనే ఉద్దేశము ఉంటే వంశధార కాలువ బొడ్డపాడు చెరువు మీదుగా ఇచ్ఛాపురం వరకు పొడిగించి రైతుల మన్ననలు పొందగలరని కోరారు.



# ప్రజల భాగస్వామ్యంతోనే కుష్టు వ్యాధి నిర్మూలన

**-డీఎంహెచ్వో బాలమురళీకృష్ణ**

**శ్రీకాకుళం, జనవరి 30(వార్త):** ప్రజల భాగస్వామ్యముతోనే కు వ్యాధి నిర్మూలన సాధ్యం అని డిఎంహెచ్వో డా బాలమురళీకృష్ణ అన్నారు. మహాత్మా గాంధీ జయంతి వర్ధంతి సందర్భంగా జనవరి 30 గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో "కుష్టు వ్యతిరేక దినం" ర్యాలీని డిఎంహెచ్వో డా బాలమురళీకృష్ణ జండా ప్రారంభించారు. ఫిబ్రవరి 13వ తేదీ వరకు 15 రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలలో భాగంగా వైద్య సిబ్బంది జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యముతోనే కు వ్యాధి నిర్మూలన సాధ్యమని అన్నారు.ఈ సందర్భంగా కుష్టు వ్యాధి నిర్మూలన ప్రతిజ్ఞ ను చేశారు. డి ఎల్ ఓ డా శ్రీకాంత్ డిపిఎంఓ వాన సురేష్ కుమార్, డిఎన్ఎమ్ఓ డా.ప్రవీణ్ డెమో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.






## మదర్ థెరిస్సా ఆశ్రమం సందర్శన

**శ్రీకాకుళం, జనవరి 30(వార్త):** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసి నాయుడు స్థానిక సానావీధి వద్ద గల మదర్ థెరిస్సా ఆశ్రమాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నలుగురికి సేవ చేసే సేవాభావం అందరిలోనూ ఉండాలని వృద్ధులు దేశానికి ఎప్పటికీ భారం కాదన్నారు. మార్గదర్శి జాతిపిత అయినటువంటి మహాత్మ గాంధీని స్మరించుకుంటూ అతను చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలో గల వృద్ధులకు దుప్పట్లను, పండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.ఇందిరా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకి బడ్జెట్లో ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి

**-సామాజికవేత్త జుత్తు తాతారావు**

**పలాస, జనవరి 30(వార్త):** రాష్ట్ర విభజనతో అనేక రంగాలలో వెనుకబడిన శ్రీకాకుళం జిల్లాకు వచ్చే బడ్జెట్లో ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని ప్రముఖ సామాజికవేత్త జుత్తు తాతారావు డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ, త్వరలో ప్రవేశ పెట్టనున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ లలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు కావాలన్నారు. ప్రధానంగా విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాకు సాగు, త్రాగునీరు అందించేందుకు నిర్దేశించబడిన నదుల అనుసంధానం ఒక చిరకాల స్వప్నం గానే మిగిలి పోయిందని ఆవేదనన వ్యక్తం చేశారు. ప్రధానంగా వంశధార నది జలాలు పూర్తిస్థాయిలో సద్వినియోగం జరగడం లేదని చెప్పడానికి ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గ ప్రాంతం వరకు సాగునీరు, త్రాగునీరు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన నియోజకవర్గాలలో ఇచ్ఛాపురం నియోజకవర్గం ఒకటిని, అలాగే పారిశ్రామికరణకు కూడా ఉద్దాన ప్రాంతం నోచుకోకపోవడం వల్ల ఉద్దానం ప్రజలు వలసలు పోవడం పరిపాటి అయిందని ఆయన ఆవేదన చెందారు. జిల్లాకి సుదూర సాగర తీరం ఉన్నప్పటికీ, మౌలిక రంగ సౌకర్యాలు కల్పనలో కొన్ని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం వల్ల ఉద్దానం వలసల అడ్డాగా ముద్ర పడిందన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారుతున్న గాని ఉద్దానం ప్రాంతం నుంచి వలసలు అరికట్టకపోవడం దురదృష్టకర మన్నారు. ముఖ్యంగా ఉద్దానం ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న కిడ్నీ మహమ్మారిని శాశ్వతంగా తరిమి కొట్టడానికి ఈ ప్రాంతవాసులు చేసిన ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న పలాస కిడ్నీ రీసెర్చ్ కేంద్రం కేవలం కిడ్నీ రోగులకు డయాలసిస్ కేంద్రంగా మారుతుందన్న విమర్శలను ప్రభుత్వాలు సుమోటోగా తీసుకొని పలాస కిడ్నీ రీసెర్చ్ కేంద్రం ద్వారా కిడ్నీ మహమ్మారిని శాశ్వతంగా తరిమి కొట్టేందుకు మరింత చొరవ చూపడానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని ఆయన కోరారు. ఉద్దానం ప్రజలకు శాశ్వత దాహార్తి తీర్చేందుకు నిర్దేశించబడిన రూ. 700 కోట్లతో వంశధార జలాలు మళ్లించి చేపట్టిన మంచినీటి పథకం యుద్ధ ప్రాతిపదికన ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఆయన కోరారు. మత్స్యకారులకు ఉద్దేశించబడిన ఫిషింగ్ హార్బర్లు సకాలంలో చేపట్టాలని, అలాగే మూలపేట ఓడ రేవు నిర్మాణం పూర్తిచేయాలని, అందులో స్థానికులకు ఉద్యోగ, అవకాశాలు కల్పించాలని, తద్వారా మరిన్ని పరిశ్రమలు జిల్లాకు తరలివచ్చే అవకాశం ఉంటుందని జుత్తు తాతారావు అభిప్రాయపడ్డారు.




## హిందూ ధార్మిక సభ ప్రారంభం




**ఇచ్ఛాపురం, జనవరి 30(వార్త):** ఇచ్ఛాపురంలో గల బాలబ్రహ్మానంద సరస్వతీ ఆశ్రమం ప్రాంగణంలో గురువారం వారాహి యాగం, హిందూ ధార్మిక సభ జరిగింది. వివిధ పీఠాధిపతులు పాల్గొన్నారు. భగవాన్ గౌరంగదాస్ (ఇస్కాన్-శ్రీకాకులం) ఈ సభలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాలం అశోక్ స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. 15మంది పీఠాధిపతులతో వేద ఆశీర్వచన సన్మాన కార్యక్రమం జరిపించారు. నియోజకవర్గంలో 30మంది అర్చకులు సత్కారం బాలబ్రహ్మానంద సరస్వతీ ఆశ్రమం తరుపున నిర్వహించారు.

## సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తా



**పలాస, జనవరి 30(వార్త):** సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానని, పార్టీలో అందరినీ కలుపుకొని పనిచేస్తానని వైసిపి పట్టణ నూతన అధ్యక్షులు శిష్టు గోపి అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ నూతన అధ్యక్షులుగా మాజీ మంత్రివర్యులు అప్పలరాజు ఆశీస్సులతో ఇటీవల నియమితులైన శిష్టు గోపిని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పలాస పట్టణ యువత ఈరోజు దుశ్శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ పార్టీ విజయం కోసం సైనికుల మాదిరిగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలంతా కలిసికట్టుగా పని చేయాలని కోరారు. యువత మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ కోసం, మాజీ మంత్రి అప్పలరాజు కోసం, టౌన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో మరింత సమయం కేటాయించి ప్రజల సమస్యలు తెలుసని వాటి పరిస్కారం కోసం రాజీలేని పోరాటం చేసి ప్రజల అభిమానం పొంది, పార్టీ విజయానికి కృషి చేస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో కొత్తపల్లి వాసు,బోనెల గణపతి, లండ పాపారావు, నెయ్యల శివకుమార్, నందిగాం.ప్రసాద్, తోట సోమేశ్, కొవ్వురు.రాజేష్, కరుమూజు.లక్ష్మీపతి మొదలగువారు పాల్గొన్నారు

## స్వదేశానికి చేరుకున్న వలస కార్మికుడు

**ఇచ్ఛాపురం, జనవరి 30(వార్త):** బెల్లుపడకి చెందిన బచ్చు మణికంఠ థాయి లాండ్‌కి వెళ్లి అక్కడనుండి మైన్మార్ లో 8 నెలల చిత్రహింసలు పెట్టి బంధించిన మణికంఠని విశ్వ ప్రయత్నం చేసి భారతదేశానికి తిరిగి రప్పించిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌బాబును రామయ్యపుట్టుగలో నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులు, బెల్లుపడ గ్రామస్తులు కలిశారు.



# జిల్లాలో 486 పశువైద్య శిబిరాల ఏర్పాటు

**-వెటనరీ జేడీ డాక్టర్ రమణ**

**వంగర, జనవరి 30(వార్త):** విజయనగరం జిల్లాలో ఇంతవరకూ 486 పశువైద్యశిబిరాలు నిర్వహించినట్లు జిల్లా పశు వైద్య శాఖ జేడీ డాక్టర్ వై.వి.రమణ తెలిపారు.గురువారం ఆయన వంగర మండలంలోని మగ్గూరు గ్రామంలో పశువైద్య శిబిరాన్ని, గోకులాల షెడ్, మగ్గూరు లో రూ.80 లక్షలలతో ఏర్పాటు చేసిన మేకల యూనిట్‌ను ఆయన పరిశీలించారు.అనంతరం ఆయన్ని కలిసిన మీడియాతో మాట్లాడారు. ఈ నెల 20 నుండి జిల్లాలో 27 మండలాల్లో ఇంతవరకూ పశువైద్య శిబిరాలు నిర్వహించినట్లు వెటన్నరీ జేడియే పెర్కొన్నారు. ఈ శిబిరాలు జిల్లాలో ప్రతీ మండలంలో రోజుకు రెండు శిబిరాలు నిర్వహించినట్లు వివరించారు. పెంపకందారులు నిర్లక్ష్యం విడనాడి ఎప్పటికప్పుడు స్థానిక పశువుల ఆసుపత్రిలో వైద్య చికిత్సలు అందిస్తే చక్కటి ఆరోగ్యాన్ని పశువులు పొందుతాయన్నారు. వంగర పశువైద్య సిబ్బంది పై వచ్చిన ఆరోపణలపై తగిన అదేశాలు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట స్పెషలాఫీసర్ డాక్టర్ వేణు మాధవ్, చిన్నయ్య, డాక్టర్ వేగిరెడ్డి రాము తదితరులున్నారు.



# పాఠశాలల ఆకస్మిక తనిఖీలు



**ఇచ్ఛాపురం, జనవరి 30(వార్త):** ఇచ్ఛాపురం మండలంలోని వివిధ పాఠశాలలను ఎంఈఓ 1, 2, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చారు. ఎంఈఓ కురుమన అప్పారావు గ అయ్యవారి పేట, జగన్నాథపురం పాఠశాలను పరివేక్షించారు. పాఠశాల రికార్డులను విద్యార్థుల అభ్యసన సామ ర్థ్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు ఎండిఎం సిబ్బందికి సూచనలిచ్చారు. ఎంఈఓ 2 ఎస్ విశ్వనాథం తిప్పన పుట్టుగ పాఠశాలను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను, పాఠశాల వివిధ రికార్డులు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. గవర్నమెంట్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్ విశ్వనాథం ముత్యాలమ్మ పేట పాఠశాలను, భవిత కేంద్రాన్ని పర్యవేక్షించారు. రత్తకన్న కాంప్లెక్స్ చైర్మన్ పావని కుమారి జడ్పీహెచ్ ఎస్ మండపల్లి, ఎంపీపీ ఎస్ మండపల్లి పాఠశాలను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరి శీలించారు. వీరితోపాటు సిఆర్ఎంటిలు బడి బయట పిల్లలను గుర్తించడంలో ఇటుకలబట్టి కార్మికుల బడి వయసుపిల్లలను గుర్తించి కార్యాలయానికి సమాచా రాన్ని అందించారు. వీరి కోసం ప్రత్యేకంగా సెంట ర్లను ఏర్పాటు చేస్తామన్నారు. సమగ్ర శిక్ష శ్రీకాకుళం సమాచారం మేరకు ఈ సర్వే నిర్వహించారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఎస్టీ హాస్టల్ లో వైద్య శిబిరం



**మందస, జనవరి 30(వార్త):** మందస పట్టణంలోని గిరిజన బాలుర వసతిగృహంలో వైద్య శిబిరం నిర్వహించారు. మందస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మద్దిల సంపత్రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు చేశారు. బావిని క్లోరినేషన్ చేశారు. అదేవిధంగా విద్యార్థుల ఆహారాన్ని, వంటశాలను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్.వి. ఎస్.రుక్మిణి, ఏఎన్ఎం పుష్పబెహరా, హెల్త్ అసిస్టెంట్ ప్రేమ్, ఆశా జి.హేమలత తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్‌తో జిల్లా బీజేపీ అధ్యక్షుడు భేటీ

**ఇచ్ఛాపురం, జనవరి 30(వార్త):** బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వర రావు ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాలం అశోక్ ను మర్యాద పూర్వకంగా భేటి అయ్యారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బుద్ధాల నిర్మల రెడ్డి, జిల్లా ట్రేడ్ సెల్ కన్వీనర్ జి. సాయికామేష్,మంగి లక్ష్మీ, వి కె ప్రసాద్,సాలిన ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**పలాస, జనవరి 30(వార్త):** పలాస సమీప జాతీయ రహదారికి ఆనుకునిఉన్న కోసంగిపురం చెరువు కాలువలో గుర్తు తెలియని మృతదేహం కలకలం రేపింది. అటుగా వెళుతున్న ఓ వ్యక్తి కంట పడడంతో పోలీసులకు సమాచారం అందించాడు. హుటాహుటిన క్లూస్ టీమ్ తో ఘటనా స్థలానికి చేరుకున్న కాశీబుగ్గ పోలీసులు ఆధారాలు సేకరించి మృతదేహాన్ని పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



మెడలో రుద్రాక్షమాల ప్యాంటు షర్ట్ ధరించిఉన్న గుర్తు తెలియని యువకుని(30) మృతదేహం లభ్యం కావడంతో మృతుని వివరాలకోసం పోలీసులు ఆరా తీస్తున్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న కాశీబుగ్గ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా గత వారం రోజుల్లో వరుస మృతదేహాలు లభ్యమౌతున్న నేపథ్యంలో పలాస ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు.

## డ్యాన్స్ ఫెస్టివల్‌కు ఇచ్ఛాపురం కళాకారులు



**ఇచ్ఛాపురం, జనవరి 30(వార్త):** రాజమహేంద్రవరంలో నిర్వహించే నేషనల్ డ్యాన్స్ అండ్ మూజిక్ ఫెస్టివల్‌కు స్వేచ్ఛా నృత్య తరంగిణి కూచిపూడి భరత నాట్యం జానపద నాట్య శిక్షణాలయం నాట్య కళాకారులు ప్రయాణమయ్యారు. వీరిలో నాట్యగురువు మంగి దివ్య, డి.ఉపాసన, ఎం.తేజశ్రీ, ఎం.వర్షిని. ఎస్.లాస్య. సి.హెచ్.భూమిక. పి.చార్వి, శ్రావణి, డి.యశోద, భవ్యశ్రీ లిమయి ఉన్నారు. కళాకారులకు అకాడమీ నాట్య గురువు మంగి దివ్య, అధ్యక్షులు కే గోవిందరావు, కోశాధికారి మంది తాలమ్మ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పశు వైద్య శిబిరాలతో పాడి రైతులకు మేలు



**మందస, జనవరి 30(వార్త):** పశు వైద్య శిబిరాలతో పాడి రైతులకు మేలు కలుగుతోందని మందస, హరిపురం పశువైద్యాధికారులు డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్, డాక్టర్ కిల్లి ఉమాభారతి అన్నారు. మందస మండలంలోని బైరి సారంగపురం, బెల్లుపటియా సచివాలయాల పరిధిలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ధర్మేంద్ర, ధనుంజయ రావు, బాలకృష్ణ, శ్రీను, సంతోషి, హరికృష్ణ, కళ్యాణ్, నేతాజీ, లక్ష్మి, పార్వతి, రాజ్యలక్ష్మి, ఉమా, మురళి, ఇంతియాజ్, పురుషోత్తం పాల్గొన్నారు.

## ఉపకరణాల కోసం 210 మంది నమోదు

పలాస, జనవరి 30, (వార్త): శ్రీకాకుళం జిల్లాలో విభిన్నప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అలీమ్ కో సంస్థ హైదరాబాదు వారిచే ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా వారి సి. యస్. ఆర్ ఎండ్స్ సహకారముతో విభిన్నప్రతిభావంతుల సహాయ ఉపకరణముల కొరకు గుర్తింపు గురువారం శిబిరంనిర్వహించారు. పలాస ఎంపీడీవో వసంత్ కుమార్ ఆధ్వర్యంలో శిబిరములో 210 మంది చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.




# బాపూజీ బాట విశ్వశాంతికి స్ఫూర్తి

**పలాస, జనవరి 30(వార్త):** భారతదేశానికి శాంతి, అహింస పద్ధతులతో స్వాతంత్ర్యాన్ని సాధించిన మహాత్మా గాంధీ చూపిన మార్గమే స్ఫూర్తిదాయకమని పలాస– కాశిబుగ్గ పురపాలక సంఘం చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. గురువారం కాశీబుగ్గ బస్టాండ్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. తరువాత చైర్మన్ బల్ల గిరిబాబు భారత స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసి అమరులైన వారిని స్మరిస్తూ.. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే దృఢ సంకల్పంతో వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్, కౌన్సిలర్లు పిచ్చుకల అజయ్, సవర సోమేశు , కర్రీ మాధవరావు, గుజ్జు జోగారావు, బెల్లాల శీను, వైసీపీ నేతలు డబ్బీరు నాగు, బడగల మధు తదితరులు పాల్గొన్నారు.





**మందస, జనవరి 30(వార్త):** గాంధీ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని శాతవాహన డిగ్రీ, జూనియర్ కళాశాలల పరిపాలనాధికారి బిన్నళ శివకుమార్ అన్నారు. హరిపురంలో శాతవాహన డిగ్రీ, జూనియర్ కళాశాలల ఆవరణలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాలల ఏఓ బి.శివ, డిగ్రీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ మజ్జి భాస్కరరావు, బి.దుదిష్టినాయుడు, డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ పీఓ బత్తిని శాంతారావు, జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ పీఓ ఎన్.రామ్ కుమార్ కళాశాల అధ్యాపక, అధ్యాపేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




**ఇచ్ఛాపురం, జనవరి 30(వార్త):** శాంతి నికేతన్ స్కూల్ లో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. చైర్మన్ డి. కృష్ణమూర్తి రెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కే. సి. పూరి, ఉపాధ్యాయులు సురేఖ, పద్మజ, సునీత, శాంతి, ఇంటరాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ తేజస్, సెక్రటరీ మోహన్ ప్రియా, వైస్ ప్రెసిడెంట్ జిహారిక, జాయింట్ సెక్రటరీ డి. హర్ష వర్ధన్ రెడ్డి ,జ్యోష్న పాల్గొన్నారు.

# పాడైన కాలువలు..పట్టించుకోని అధికారులు..!

**పలాస, జనవరి 30(వార్త):** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి 17వ వార్డు గాయత్రి నగర్ లో మురుగు కాలువలు కంపు కొడుతున్నాయిని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శానిటేషన్ అధికారుల నిర్లక్ష్యంతో కాలువలు శుభ్రపరచకపోవడంతో గబ్బు కొడుతున్నాయిని పట్టణ వాసులు విమర్శలు గుప్పిస్తున్నారు . గత ఏడాది గాంధీనగర్ సచివాలయం చెంతనే అపార్ట్మెంట్ నిర్మించడానికి జెసిబి యంత్రాలతో గోతులు త్రవ్విన ప్రైవేట్ వర్కర్లు మట్టిని చెంతనున్న మురుగు కాలువల్లోకి తోసేశారు. దీంతో ఎక్కడ మురిగినీరు అక్కడే నిలిచిపోయి అధ్వానంగా తయారైంది. ఇళ్లల నుంచి వచ్చే మురుగునీరు ఎక్కడికి కక్కడే నిలిచిపోవడంతో కాలువలు దుర్వాసనలు వెదజల్లుతున్నాయి. దీంతో కాలనీవాసులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. దోమలు కూడా వృద్ధి చెందడంతో పలువురు మలేరియా, క్యూలెక్స్ వాధులతో రోగాల బారిన పడి ఆసుపత్రుల పాలై జేబులు గుల్ల చేసుకుంటున్నారు. కాలువ మీద వేసిన పలకలను తొలగించిన అపార్ట్మెంట్ వర్కర్లు కాలువపై పలకలు సరిచేయకపోవడంతో గాయత్రి నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక ప్రక్క మురుగు కాలువలు గబ్బు కంపు కొడుతుండగా మరోవైపు కాలనీకి వెళ్లే రోడ్డుపై పలకలు వేయక పోవడంతో గాయత్రి నగర్ లో ఎల్ ఆకారంలో ఉండే వీధి లోకి ద్విచక్ర వాహనాలు వెళ్ళలేని దుస్థితి ఏర్పడింది. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శానిటేషన్ సిబ్బంది కూడా మురుగు కాలువ లను శుద్ధి చేయక పోవడంతో చెత్తాచెదాలతో నిండి దుర్గంధ భరితంగా తయారయ్యాయి. ఏడాదికాలంగా ఇబ్బందులు పడుతున్న మున్సిపల్ అధికారులు గుడ్లప్పగించి చోద్యం చూస్తున్నారు తప్ప పట్టించుకునే దాఖలాలు కానరావడం లేదని గాయత్రి నగర్ వాసులు బహిరంగంగా విమర్శలు గుప్పిస్తున్నారు. మున్సిపల్ శానిటేషన్ , ప్రజారోగ్య ఇంజనీరింగ్ సిబ్బంది జాడ కాన రాక పోవడంతో ఎక్కడ వేసిన



గొంగళి అక్కడ అన్న చందంగా గాయత్రి నగర్ లో అపారిశుధ్యం తాండవిస్తోంది. ఇప్పటికైనా పలాస మున్సిపల్ అధికారులు స్పందించి మురుగు కాలువలను శుభ్రపరిచి , కాలువలపై పలకలు వేసి గాయత్రి నగర్ కాలనీ వాసుల కష్టాలు తీర్చాలని వారు కోరుతున్నారు.

# తూతూ మంత్రంగా పశు వైద్య శిబిరాలు

**- ఎంపీపీ ఉత్తరావల్లి సురేష్ ముఖర్జీ**

**వంగర, జనవరి 30(వార్త):** రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పశువైద్య శిబిరాలు నిర్వహించి పశువులకు ఎటు వంటివ్యాధులు ప్రబలకుండా ముందుగానే తగుజాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలున్నప్పటకీ ఇక్కడ సంబంధిత అధికారులు“ తూతూమంత్రంగా చేస్తున్నారని, సక్రమంగా చేపట్టటం కానీ, పట్టించుకోవటంలేదని ఎంపీపీ ఉత్తరావల్లి సురేష్ ముఖర్జీ అధికారుల పనితీరు పై మండిపడ్డారు. ఆయన గురువారం మండల పరిషత్ కార్యాలయం తన ఛాంబర్లో విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. వంగర మండలంలోని గ్రామాల్లో ఈ శిబిరాలు ఏర్పాటు చేసినట్లు ఆయా



గ్రామాలు రైతులకు గానీ,ప్రజాప్రతినిధులకు ఎవరికీసమాచారం ఇవ్వటం లేదని ఆయన అన్నారు. దీంతో రైతులకు సరియైన సమాచారం లేకతమను అడుగుతున్నారని ఇక్కడ పశువైద్య సిబ్బంది పై ఆయన ధ్వజ మెత్తారు.ఇక్కడపశువైద్య శిబిరాలు నిర్వహణ సక్రమంగా లేని విషయాన్ని జిల్లా వున్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ల నున్నట్లు ఆయన వివరించారు. ప్రజాప్రతినిధులకు పూర్తిగా సమాచారం లేకుండా,ఎప్పుడు ఏంచేస్తున్నది ఎవ్వరికీ తెలియకుండా,అస్థ,వ్యస్థంగా చేస్తున్నారని ధ్వజమెత్తారు. డాక్టర్ల లేక పోవటం వల్ల సిబ్బంది ఈ విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు.ఈ విషయాన్ని జేడిఏ దృష్టికి ఈ దినం తీసుకెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు.అంతే కాకుండా రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి తీసు కెల్లనున్నట్లు ఎంపీపీ యూ. సురేష్ ముఖర్జీ వెల్లడించారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పలాస, జనవరి 30 (వార్త):** పలాస కాశీబుగ్గ మున్సి పాలిటీలో శుక్రవారం 132కేవీ పలాస సబ్ స్టేషన్ లో విద్యుత్ నిర్వ హణ పనులు చేపడుతున్న కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటలు వరకు పలాస, మందస, వజ్రపుకొత్తూరు మండ లాల్లో సరఫరా ఉండదని ఏఈ యజ్ఞేశ్వరరావు తెలిపారు. విద్యుత్ విని యోగదారులు సహకరించాలని కోరారు.

# బాపూజీ బాట.. విశ్వశాంతికి స్ఫూర్తి

☞ విజిలెన్స్ ఎస్పీ బర్ల ప్రసాదరావు ☞ 105 అడుగుల ఎత్తులో జాతీయ జెండా ఆవిష్కరణ






**శ్రీకాకుళం టౌన్, జనవరి 30(వార్త):** ప్రపంచానికి సత్యం, అహింస మార్గాలను అందించి పోరాట స్ఫూర్తికి ప్రతిరూపంగా నిలిచిన మహాత్మాగాంధీ చూపిన బాట విశ్వశాంతికి స్ఫూర్తిని అందిస్తుందని విజి లెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ బర్ల ప్రసాదరావు అన్నారు. గాంధేయ మార్గం మానవజాతికి ఎప్పుడూ శాంతిని ప్రబోధిస్తూ సంకల్ప శక్తిని అందిస్తుందన్నారు. నగరంలోని శాంతినగర్ కాలనీలో ఉన్న గాంధీ మందిర భారత స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్తల స్మృతివనం 4వ వార్షికోత్సవాన్ని గురువారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్తలను ఒకేచోట కొలువుదీర్చి భావితరాలకు మహనీయుల త్యాగాలను తెలియజేసే ప్రయత్నం ఎంతో గొప్పదన్నారు. బాపూజీ బాటలో మానవజాతి శాంతి కాముకులుగా తీర్చిదిద్దేందుకు భావితరాలు దేశంపట్ల భక్తిని పెంచుకునేందుకు స్మృతివనం ఎంతో స్ఫూర్తిని అం దిస్తుందని తెలిపారు. వృత్తిపరంగా ఎన్నో ప్రాంతాలు తిరిగినప్పటికీ శ్రీకాకుళం జిల్లా నేల స్వాతంత్ర్య స్ఫూర్తిని అందిస్తూ మహనీయుల త్యాగాలను సజీవంగా ఉంచిన నిర్వాహక బృందం ప్రయత్నం, దాతల సహకారం అభి నందనీయమన్నారు. తొలుత గాంధీ మందిరం ఆవ రణలో 105 అడుగుల ఎత్తులో జాతీయ జెండాను ఆవి ష్కరించారు. అలాగే విశ్వశాంతి కోరుతూ జిల్లాకు చెందిన పోలీసు, సీఆర్పీఎఫ్, ఆర్మీలో పనిచేసి అమరవీరులైన వారి అమరవీరుల స్థూపం గాంధీ మందిరంలో నెలకొల్పిన క్రమంలో అక్కడ శాస్త్రోక్తంగా విశ్వశాంతి హెూమాన్ని నిర్వాహక బృందం ఆధ్వర్యంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్, సరోజ దంపతులు నిర్వహించారు. విజిలెన్స్ ఎస్పీ బర్ల ప్రసాదరావుతోపాటు గాంధీమందిర ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు హెూమం పూర్ణాహుతిలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా అవధాన పండితులు పైడి హర నాథరావు, నిష్టల నర్సింహమూర్తి, స్వాతంత్ర్య సమర యోధుల కీర్తిని ఆలపించారు. అనంతరం గాంధీ మందిర కమిటీ బృందం విజిలెన్స్ ఎస్పీ ప్రసాదరావును, విశ్వశాంతి హెూమకర్తలు కొంక్యాన వేణుగోపాల్ దంపతులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావును ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక ప్రతినిధులు సురంగి మోహనరావు, ఎం.ప్రసాదరావు, జామి భీమశంకర్, బలివాడ మల్లేశ్వరరావు, నిక్కు అప్పన్న, వాకర్స్ గవర్నర్ కొంక్యాన మురళీధర్, బరాటం లక్ష్మణరావు, డాక్టర్ చింతాడ కృష్ణమోహన్, పొన్నాడ రవికుమార్, బాడాన దేవభూషణ్, నటుకుల మోహన్, కొమ్ము రమణమూర్తి, నక్క శంకరరావు, గుత్తు చిన్నా రావు, పెంకి చైతన్యకుమార్, మహిబుల్లాఖాన్, మెట్ట అనంతంభట్లు, పందిరి అప్పారావు, బుడుమూరు సూర్యా రావు, మాజీ సైనికుల సంక్షేమాధి కారి ఈశ్వరరావు, తమ్మినేని ఉషారాణి, బెందాళం వరలక్ష్మి, పద్మావతి, పాండ్రంకి మురళీకృష్ణ, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## రథసప్తమి ఉత్సవాలకు దానేటి సాయం



**శ్రీకాకుళం, జనవరి 30(వార్త):** ఆరోగ్య ప్రదాత, ప్రత్యక్ష దైవం అరసవల్లి సూర్యనారాయణ స్వామి రథసప్తమి ఉత్సవాలకు జనసేన నాయకులు, ప్రముఖ గైనిక్ వైద్య నిపుణులు నేను సైతం అంటూ ముందుకు కదిలారు.తన చాంబర్లో కార్పొరేషన్ ఆర్ఐ ఉమామహేశ్వరరావుకు రూ.50వేల చెక్కును గురువారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దానేటి శ్రీధర్ మాట్లాడుతూ రథసప్తమి ఉత్సవాలను రాష్ట్ర పండుగ నిర్వహించడం అభినందించదగ్గ విషయమన్నారు. ఉత్సవాల నిర్వహణ కోసం నగర సుందరీకరణకు శ్రీకారం దిద్దిన కేంద్ర రాష్ట్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, అచ్చం నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఎమ్మెల్యే గొండు శంకర్లకు అభినందనలు తెలిపారు. ఈ ఏడాది నిర్వహించే రథసప్తమి వేడుకలు సిక్కోలు ఆధ్యాత్మిక చరిత్రలో కలికితురాయిగా నిలిచిపోతుందని ఆకాంక్షించారు. శోభాయాత్ర, క్రీడా పోటీలు, లేజర్ షో, పలు సంస్కృత కార్యక్రమాలతో భక్తులకు ఉల్లాసాన్ని కలిగించేలా కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికలు రచించిన జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# 27న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక

- ✻ జనవరి 29 నుంచే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు
- ✻ 24 గంటల్లో రాజకీయ పోస్టర్లు, ఫొటోలు తొలగించండి
- ✻ ఫిబ్రవరి 3న నామినేషన్ల స్వీకరణ
- ✻ 10న ముగియనున్న నామినేషన్లపర్వం
- ✻ 11న పరిశీలన, 13న ఉపసంహరణ
- ✻ 27న పోలింగ్, మార్చి 3న కౌంటింగ్
- ✻ జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, జనవరి 30 (వార్త):** ఉత్తరాంధ్ర పరిధిలోని విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాలకు సంబంధించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 27వ తేదీ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరగనుందని, దీనికి సంబంధించిన అన్ని రకాల ప్రక్రియలను జిల్లా అధికార యంత్రాంగం మొదలు పెట్టిందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. ఎన్నికల సంఘం వెలువరించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 29వ తేదీ నుంచే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ 24 గంటల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పబ్లిక్ ప్రాంతాల్లో రాజకీయపరమైన పోస్టర్లు, ఫోటోలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

### షెడ్యూల్ ప్రకారమే..

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం వెలువరించిన షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ జారీ అవుతుందని, ఆ రోజు నుంచి అన్ని ప్రభుత్వ పని దినాల్లో ఉదయం 11 నుంచి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారని కలెక్టర్ అన్నారు. 10వ తేదీ సాయంత్రం 3.00 గంటలతో నామినేషన్ల ప్రక్రియ ముగుస్తుందని, 11న పరిశీలన, 13న ఉపసంహరణ ప్రక్రియ జరుగుతుందని పేర్కొన్నారు. 27వ తేదీ ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. మార్చి 3వ తేదీన కౌంటింగ్ ప్రారంభమవుతుందని, 8వ తేదీతో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని కలెక్టర్ వివరించారు. జనరల్ అభ్యర్థులు రూ.10,000, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5,000 ధరావతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఫారం-26 ద్వారా అఫిడవిట్ సమర్పించాలన్నారు. సాధారణ ఎన్నికల మాదిరిగానే ఇప్పుడు కూడా అన్ని రకాల నిబంధనలు అభ్యర్థులకు వర్తిస్తాయని స్పష్టం చేశారు.

### ఓటర్లు 4829... పోలింగ్ కేంద్రాలు 31

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ తుది ఓటర్ల జాబితా ప్రకారం జిల్లా పరిధిలో 4829 మంది ఓటర్లు ఉన్నారని, వారిలో పురుషులు 3275, కాగా మహిళా ఓటర్లు 1554 మంది ఉన్నారని కలెక్టర్ పేర్కొన్నారు. అర్హత కలిగిన వారు నామినేషన్ ప్రక్రియ ముగియడానికి పది రోజుల ముందు వరకు అనగా జనవరి 31వ తేదీ సాయంత్రం 03.00 గంటల వరకు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు వీలుగా పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు సమకూరుస్తున్నామని కలెక్టర్ చెప్పారు.

### నియమావళి అమలు పర్యవేక్షణకు 30 బృందాలు

జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్ట అమలుకు చర్యలు తీసుకున్నామని, దానిలో భాగంగా ఎంపీడీవో, వీడియోగ్రాఫర్తో కూడిన 30 ఎంసీసీ బృందాలను మండలానికి ఒకటి చొప్పున నియమించామని కలెక్టర్ చెప్పారు. అలాగే మండలానికి ఒకటి చొప్పున తహసిల్దార్, ఎస్ఐ, వీడియో గ్రాఫర్ తో 30 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546